"మధురమైన పిల్లలూ - ఇప్పుడు విదేహీగా అయ్యే అభ్యాసము చేయండి, మీ ఈ వినాశీ దేహము పట్ల ఉన్న ప్రేమను తొలగించి ఒక్క శివబాబాను ప్రేమించండి"

ప్రశ్న:- ఈ అనంతమైన పాత ప్రపంచము పట్ల ఎవరికైతే వైరాగ్యము కలిగిందో, వారి గుర్తులు ఏమిటి?

జవాబు:- వారు ఈ కనులతో ఏదైతే చూస్తారో - అది చూస్తూ కూడా చూడనట్లుగా ఉంటారు. వారి బుద్ధిలో ఏముంటుందంటే - ఇదంతా సమాప్తమవ్వనున్నది, వీరంతా మరణించి ఉన్నారు, మేమైతే శాంతిధామానికి, సుఖధామానికి వెళ్ళాలి. వారి మమకారము తొలగిపోతూ ఉంటుంది. యోగములో ఉంటూ ఎవరితోనైనా మాట్లాడితే ఎదుటివారికి కూడా ఆకర్షణ కలుగుతుంది. జ్ఞానము యొక్క నషా ఎక్కి ఉంటుంది.

పాట:- ఓం నమ: శివాయ...

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. జ్ఞాన మార్గములో తమ అవస్థను చాలా దృఢముగా తయారుచేసుకోవాలి. విదేహీగా అవ్వాలి. ఒక్క తండ్రి పట్ల మాత్రమే సత్యాతి-సత్యమైన ప్రీతిని పెట్టుకోవాలి.
2. డ్రామా వ్రాతపై అచలంగా ఉండాలి. డ్రామాలో ఏది జరిగితే, అది రైట్. ఎప్పుడూ స్థిరత్వము కోల్పోకూడదు, ఏ విషయములోనూ సంశయము రానివ్వకూడదు.

వరదానము:- బలహీనతలకు ఫుల్ స్టాప్ పెట్టి తమ సంపన్న స్వరూపాన్ని ప్రఖ్యాతము చేసే సాక్షాత్కార మూర్త భవ

విశ్వము మీ కల్పక్రితపు సంపన్న స్వరూపాన్ని, పూజ్య స్వరూపాన్ని స్మరణ చేస్తూ ఉంది, అందుకే ఇప్పుడు మీ సంపన్న స్వరూపాన్ని ప్రాక్టికల్‌గా ప్రఖ్యాతము చేయండి. గతించిన బలహీనతలకు ఫుల్ స్టాప్ పెట్టండి, దృఢ సంకల్పము ద్వారా పాత స్వభావ, సంస్కారాలను సమాప్తము చేయండి, ఇతరుల బలహీనతలను కాపీ చేయకండి, అవగుణాలను ధారణ చేసే బుద్ధిని సమాప్తము చేయండి, దివ్య గుణాలను ధారణ చేసే సతోప్రధాన బుద్ధిని ధారణ చేయండి, అప్పుడు సాక్షాత్కార మూర్తులుగా అవుతారు.

స్లోగన్:- తమ అనాది మరియు ఆది గుణాలను స్మృతిలో ఉంచుకుని వాటిని స్వరూపములోకి తీసుకురండి.

<u>అవ్యక్త ప్రేరణలు</u>

<u>పరోపకార భావనతో సంపన్నులుగా అయి అపకారికి కూడా ఉపకారము చేయండి</u>

ఎవరైనా నిందించినా, అసత్యమైన ఆరోపణలు చేసినా, మీకు కోపము రాకూడదు. అపకారులకు ఉపకారము చెయ్యటము, ఇదే బ్రాహ్మణులైన మీ కర్మ. వారు నిందిస్తే మీరు ఆలింగనము చేసుకోండి, ఇదే అద్భుతము. దీనినే పరివర్తన అని అంటారు. ఆలింగనము చేసుకునేవారిని ఆలింగనము చేసుకోవటము, ఇదేమంత పెద్ద విషయము కాదు కానీ నిందించేవారిని సత్యమైన మిత్రునిగా మనసుతో ఒప్పుకోండి, అప్పుడు ఉపకారము చేసేవారు అని అంటారు.

"మధురమైన పిల్లలూ - యోగబలముతో వికారాల రూపీ రావణుడిపై విజయము ప్రాప్తి చేసుకుని సత్యాతి-సత్యమైన దసరాను జరుపుకోండి"

ప్రశ్న:- రామాయణానికి మరియు మహాభారతానికి పరస్పరములో ఏం సంబంధముంది? దసరా ఏ విషయాన్ని నిరూపిస్తుంది?

జవాబు:- దసరా జరుపుకోవడము అనగా రావణుడు సమాప్తమవ్వడము మరియు సీతలకు విముక్తి లభించడము. కానీ కేవలం దసరాను జరుపుకోవడము వల్ల రావణుడి నుండి విముక్తి లభించదు. ఎప్పుడైతే మహాభారతము జరుగుతుందో, అప్పుడు సీతలందరికీ విముక్తి లభిస్తుంది. మహాభారత యుద్ధముతో రావణ రాజ్యము సమాప్తమవుతుంది. కనుక రామాయణానికి, మహాభారతానికి మరియు గీతకు పరస్పరములో చాలా లోతైన సంబంధముంది.

పాట:- సభలో జ్యోతి వెలిగింది...

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. తండ్రి సమానముగా ప్రేమసాగరులుగా అవ్వాలి. ఎప్పుడూ కూడా ఆవేశములోకి రాకూడదు. మీ మాటలను చాలా మధురముగా ఉంచుకోవాలి. అందరినీ సంతుష్టపరచాలి.
2. కష్టపడి ఎముక ఎముకను సేవలో ఉంచాలి. ఇప్పుడు ఈ పాత శరీరాన్ని వదిలి వెళ్ళి రాకుమార-రాకుమారీలుగా అవుతాము అనే నషాలో ఉండాలి.

వరదానము:- దేహీ-అభిమానీ స్థితిలో స్థితులై సదా విశేషమైన పాత్రను అభినయించే సంతుష్టమణి భవ

ఏ పిల్లలైతే విశేషమైన పాత్రధారులో, వారి ప్రతి కర్మ విశేషముగా ఉంటుంది, ఏ కర్మ కూడా సాధారణముగా ఉండదు. సాధారణ ఆత్మ ఏ కర్మనైనా దేహాభిమానిగా అయి చేస్తుంది మరియు విశేష ఆత్మ దేహీ-అభిమానిగా అయి చేస్తుంది. ఎవరైతే దేహీ-అభిమానీ స్థితిలో స్థితులై కర్మలు చేస్తారో, వారు స్వయము కూడా సదా సంతుష్టముగా ఉంటారు మరియు ఇతరులను కూడా సంతుష్టపరుస్తారు, అందుకే వారికి సంతుష్టమణి అనే వరదానము స్వతహాగా ప్రాప్తిస్తుంది.

స్లోగన్:- ప్రయోగీ ఆత్మలుగా అయి యోగ ప్రయోగము ద్వారా సర్వ ఖజానాలను పెంచుకుంటూ వెళ్ళండి.

<u>అవ్యక్త ప్రేరణలు</u>

<u>పరోపకార భావనతో సంపన్నులుగా అయి అపకారికి కూడా ఉపకారము చేయండి</u>

కళ్యాణకారీ భావనను మరియు వృత్తిని పెట్టుకుని ఏ ఆత్మకైనా పాలన చేసినట్లయితే ఎటువంటి అపకారి ఆత్మనైనా మీ పాలన ద్వారా ఉపకారిగా చెయ్యగలరు. ఎటువంటి పతిత ఆత్మ అయినా కానీ పతిత-పావన వృత్తి ద్వారా పావనముగా అవ్వగలదు. ఏ విధముగా తల్లి తన పిల్లల బలహీనతలను కానీ, లోపాలను కానీ చూడరో, వారిని సరిచేద్దామనే చూస్తారో, అదే విధముగా పాలన చేసే కర్తవ్యము ఈ రూపములో స్థితులవ్వటము ద్వారా యథార్థముగా జరగగలదు.

"మధురమైన పిల్లలూ - యోగాగ్నితో పాపాలను భస్ముము చేసుకుని సంపూర్ణ సతోప్రధానముగా అవ్వాలి, ఎటువంటి పాప కర్మలు చేయకూడదు"

ప్రశ్న:- సత్యయుగములో ఉన్నత పదవి దేని ఆధారముగా లభిస్తుంది? ఇక్కడ ఉన్న ఏ నియమాన్ని అందరికీ వినిపించాలి?

జవాబు:- సత్యయుగములో పవిత్రత ఆధారముగా ఉన్నత పదవి లభిస్తుంది. ఎవరైతే పవిత్రతను తక్కువగా ధారణ చేస్తారో, వారు సత్యయుగములోకి ఆలస్యముగా వస్తారు మరియు పదవి కూడా తక్కువది పొందుతారు. ఇక్కడికి ఎవరైనా వచ్చినప్పుడు, వారికి ఈ నియమాన్ని వినిపించండి - దానమిస్తే గ్రహణము తొలగిపోతుంది. 5 వికారాలను దానమిచ్చినట్లయితే మీరు 16 కళల సంపూర్ణులుగా అవుతారు. పిల్లలైన మీరు కూడా మీ హృదయాన్ని ప్రశ్నించుకోండి - నాలో ఏ వికారాలు లేవు కదా?

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. తీవ్ర వేగముతో పురుషార్థము చేసి వికారాల మాలిన్యాన్ని యోగాగ్నిలో కరిగించేయాలి. పవిత్రత యొక్క పూర్తి ప్రతిజ్ఞను చేయాలి.
2. కర్మ-అకర్మ-వికర్మల గతిని బుద్ధిలో ఉంచుకుని తమదంతా కొత్త ప్రపంచము కోసం ట్రాన్స్ఫర్ చేసుకోవాలి.

వరదానము:- శ్రీమతము ఆధారముగా సంతోషాన్ని, శక్తిని మరియు సఫలతను అనుభవం చేసే సర్వ ప్రాప్తి సంపన్న భవ

ఏ పిల్లలైతే స్వయాన్ని ట్రస్టీగా భావిస్తూ శ్రీమతమనుసారముగా నడుస్తారో, శ్రీమతములో కొంచెం కూడా మన్మతాన్ని లేక పరమతాన్ని మిక్స్ చేయరో, వారికి నిరంతరము సంతోషము, శక్తి మరియు సఫలత అనుభవమవుతాయి. పురుషార్థము లేక శ్రమ తక్కువగా ఉన్నా కానీ ప్రాప్తి ఎక్కువగా ఉండాలి, అప్పుడు శ్రీమతముపై యథార్థముగా నడిచేవారు అని అంటారు. కానీ మాయ ఈశ్వరీయ మతములో మన్మతాన్ని లేక పరమతాన్ని రాయల్ రూపములో మిక్స్ చేస్తుంది, కావుననే సర్వ ప్రాప్తుల అనుభవం కలగదు. దీని కోసం పరిశీలనా శక్తిని మరియు నిర్ణయ శక్తిని ధారణ చేయండి, అప్పుడు మోసపోరు.

స్లోగన్:- ఎవరైతే తపస్యా బలముతో భాగ్యవిధాత అయిన తండ్రిని తమవారిగా చేసుకుంటారో వారే బాలక్ సో మాలిక్.

అవ్యక్త ప్రేరణలు

పరోపకార భావనతో సంపన్నులుగా అయి అపకారికి కూడా ఉపకారము చేయండి

సంతుష్టముగా ఉన్నవారిని సంతుష్టపర్చడము, స్నేహీలకు స్నేహాన్ని ఇవ్వటము, సహయోగులుగా ఉన్నవారికి సహయోగులుగా అవ్వటము - ఇది మహావీరత కాదు. కానీ ఎవరు ఎంత అసహయోగులుగా అయినా, మీ సహయోగ శక్తి ద్వారా అసహయోగులను సహయోగులుగా చెయ్యటము, దీనినే మహావీరత అని అంటారు. బలహీనముగా ఉన్నవారిని బలహీనులుగా భావించి వదలకండి, వారికి బలాన్ని ఇచ్చి బలశాలిగా చేయండి, బలహీనులను హై జంప్ చేయడానికి యోగ్యులుగా చేయండి, అప్పుడు మహావీరులని, అందరికీ ఉపకారము చేసేవారని అంటారు.

22-10-26 ప్రాతఃమురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - మహావీరులుగా అవ్వండి, మాయా తుఫాన్లతో యుద్ధం చేసేందుకు బదులుగా అచల్-అడోల్‌గా (స్థిరంగా-దృఢంగా) అవ్వండి"

ప్రశ్న:- బ్రహ్మాబాబా ఎదురుగా అనేక గొడవలు జరుగుతున్నప్పటికీ వారు ఎప్పుడూ డిస్టర్బ్ అవ్వలేదు - ఎందుకు?

జవాబు:- ఎందుకంటే బాబాకు ఏమి నషా ఉండేదంటే - నేను తండ్రి నుండి వారసత్వం తీసుకోవాలి అని. ఇదంతా కల్పక్రితం వలె జరుగుతుంది, ఇది నథింగ్ న్యూ (కొత్తేమీ కాదు). తండ్రికే అందరికన్నా ఎక్కువ నిందలు లభించాయి. మరియు శ్రీకృష్ణుడిని కూడా నిందిస్తారు. ఒకవేళ నేను కూడా నిందలు పడవలసి వస్తే, అందులో పెద్ద విషయమేముంది. ప్రపంచానికి మన విషయాల గురించి తెలియదు కావున తప్పకుండా నిందిస్తారు, అందుకే బాబా ఏ విషయంలోనూ డిస్టర్బ్ అవ్వలేదు. అదే విధంగా ఫాలో ఫాదర్ చేయండి.

పాట:- భోళానాథునికన్నా అతీతమైనవారు...

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. శ్రీమతాన్ని అనుసరించేందుకు పూర్తి ధైర్యమునుంచాలి. ఏ విషయంలోనూ భయపడకూడదు మరియు డిస్టర్బ్ అవ్వకూడదు.
2. తమ రచనను తమ చేతిలో పెట్టుకోవాలి. వారిని వికారాల నుండి రక్షించాలి. పావనంగా తయారయ్యే సలహాలను ఇవ్వాలి.

వరదానము:- సదా తండ్రి సమ్ముఖంలో ఉంటూ సంతోషాన్ని అనుభవం చేసే అలసిపోనివారిగా మరియు సోమరితనము నుండి రహితంగా కండి

ఏ రకమైన సంస్కారాన్ని లేక స్వభావాన్ని పరివర్తన చేయడంలో నిరుత్సాహులుగా అవ్వడము లేక సోమరితనము రావడము కూడా అలసిపోవడము వంటిదే, దీని నుండి అలసటలేనివారిగా అవ్వండి. అలసటలేనివారు అంటే అర్థము సోమరితనము లేకపోవడం. ఏ పిల్లలైతే ఇలా సోమరితనము లేకుండా ఉంటారో, వారు సదా తండ్రి సమ్ముఖంలో ఉంటారు మరియు సంతోషాన్ని అనుభవం చేస్తారు. వారి మనసులో ఎప్పుడూ దుఃఖపు అలలు రాలేవు, అందుకే సదా సమ్ముఖంలో ఉండండి మరియు సంతోషాన్ని అనుభవం చేయండి.

స్లోగన్:- సిద్ధి స్వరూపులుగా అయ్యేందుకు ప్రతి సంకల్పంలో పుణ్యాన్ని మరియు ప్రతి మాటలో ఆశీర్వాదాలను జమ చేసుకుంటూ ఉండండి.

అవ్యక్త ప్రేరణలు

పరోపకార భావనతో సంపన్నులుగా అయి అపకారికి కూడా ఉపకారము చేయండి

ఎవరికైతే మీ పట్ల శుభ భావము ఉంటుందో, వారి పట్ల మీరు కూడా శుభ భావము పెడతారు, ఉపకారులకు ఉపకారము చేస్తారు, ఇదేమంత పెద్ద విషయము కాదు. కానీ ఎవరైనా మిమ్మల్ని పదే-పదే పడేసేందుకు ప్రయత్నించినా, మీ మనసును విచలితము చేసినా, అప్పుడు కూడా మీకు వారి పట్ల సదా శుభచింతక భావన, దృఢమైన-స్థిరమైన భావన ఉండాలి, విషయము కారణంగా భావము మారకూడదు, ఎవరైనా అపకారము చేసినా కానీ మీరు ఒక్క క్షణములో అపకారాన్ని ఉపకారములోకి పరివర్తన చేయండి, అప్పుడు అద్భుతము అని అంటారు.

"మధురమైన పిల్లలూ - రక్త సంబంధంలోనే దుఃఖముంది, మీరు ఆ సంబంధాలను త్యజించి పరస్పరంలో ఆత్మిక ప్రేమను ఉంచుకోవాలి, ఇదే సుఖానికి మరియు ఆనందానికి ఆధారము"

ప్రశ్న:- విజయమాలలో వచ్చేందుకు విశేషంగా ఏ పురుషార్థం కావాలి?

జవాబు:- విజయమాలలోకి రావాలి అంటే విశేషంగా హోలీగా (పవిత్రంగా) అయ్యే పురుషార్థం చేయండి. ఎప్పుడైతే పక్కా సన్యాసులుగా అనగా నిర్వికారులుగా అవుతారో, అప్పుడు విజయమాలలోని మణులుగా అవుతారు. ఎలాంటి కర్మ బంధనాల లెక్కాచారాలున్నా వారసులుగా అవ్వలేరు, ప్రజల్లోకి వెళ్ళిపోతారు.

పాట:- దీపపు పురుగుల కోసం సభలో దీపం వెలిగింది...

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ఏ విధంగా బాప్‌దాదా పిల్లలపై ఎప్పుడూ కోపగించుకోరో, అదే విధంగా పిల్లలైన మీరు కూడా ఎవరిపైనా కోపగించుకోకూడదు. పరస్పరంలో ఆంతరిక ప్రేమతో వ్యవహరించాలి. ఎప్పుడూ కోపం చేయకూడదు.
2. శాంతి మరియు ఆనందం యొక్క వరదానాన్ని తీసుకునేందుకు దీపంపై పూర్తిగా బలిహారమవ్వాలి. చదువుతో సుప్రీమ్ శాంతి మరియు సంతోషము యొక్క ఈశ్వరీయ అధికారాన్ని తీసుకోవాలి.

వరదానము:- మీ ప్రత్యక్ష ప్రమాణం ద్వారా తండ్రిని ప్రత్యక్షం చేసే శ్రేష్ఠ భాగ్యశాలి భవ

ఏ విషయాన్ని అయినా స్పష్టం చేసేందుకు అనేక రకాల ఋజువులు ఇవ్వడము జరుగుతుంది. కానీ అన్నింటికన్నా శ్రేష్ఠమైన ప్రమాణము ప్రత్యక్ష ప్రమాణము. ప్రత్యక్ష ప్రమాణము అనగా మీరు ఎవరో, ఎవరికి చెందినవారో, వారి స్మృతిలో ఉండడము. ఏ పిల్లలైతే తమ యథార్థమైన మరియు అనాది స్వరూపంలో స్థితులై ఉంటారో, వారే తండ్రిని ప్రత్యక్షం చేసేందుకు నిమిత్తులు. వారి భాగ్యాన్ని చూసి భాగ్యాన్ని తయారుచేసేవారి స్మృతి స్వతహాగా వస్తుంది.

స్లోగన్:- తమ దయాదృష్టి ద్వారా ప్రతి ఆత్మను పరివర్తన చేసేవారే పుణ్యాత్ములు.

<u>అవ్యక్త ప్రేరణలు</u>

<u>పరోపకార భావనతో సంపన్నులుగా అయి అపకారికి కూడా ఉపకారము చేయండి</u>

ఎవరైనా వారి సంస్కారము లేక స్వభావము కారణంగా మీ ఎదురుగా పరీక్ష రూపంలో వచ్చినా కానీ మీరు సెకెండులో మీ శ్రేష్ఠ సంస్కారము ద్వారా, ఒక్కరి స్మృతి ద్వారా అటువంటివారి పట్ల కూడా దయాహృదయ సంస్కారాన్ని మరియు స్వభావాన్ని ధారణ చేయండి - ఇదే ఉపకారము చెయ్యటము.

"మధురమైన పిల్లలూ - మాతా-పితలను అనుసరిస్తూ సింహాసనాధికారులుగా అవ్వండి, ఇందులో కష్టమేమీ లేదు, కేవలం తండ్రిని స్మృతి చేయండి మరియు పవిత్రంగా అవ్వండి"

ప్రశ్న:- పేదల పెన్నిధి అయిన తండ్రి తన పిల్లల భాగ్యాన్ని తయారుచేయడానికి ఏ సలహాను ఇస్తారు?

జవాబు:- పిల్లలూ, శివబాబాకు మీకు సంబంధించినదేదీ అవసరము లేదు. మీరు తినండి, తాగండి, చదవండి - రిఫ్రెష్ అయి వెళ్ళండి కానీ పిడికెడు బియ్యానికి కూడా మహిమ ఉంది. 21 జన్మలకు షావుకార్లుగా అవ్వాలి, పేదవారి ఒక్క పైసా కూడా షావుకార్ల 100 రూపాయలకు సమానము, అందుకే తండ్రి డైరెక్టుగా వచ్చినప్పుడు తమదంతా సఫలం చేసుకోండి.

పాట:- నీవే తల్లివి, తండ్రివి నీవే...

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. మృత్యువు ఎదురుగా నిలబడి ఉంది కావున ఇప్పుడు స్మృతి వేగాన్ని పెంచాలి. సత్యయుగీ ప్రపంచంలో ఉన్నత పదవిని పొందేందుకు పూర్తి పురుషార్థము చేయాలి.
2. స్వ కళ్యాణం మరియు ఇతరుల కళ్యాణం చేసి ఆశీర్వాదాలను పొందాలి. పవిత్ర ప్రపంచంలోకి వెళ్ళేందుకు తప్పకుండా పవిత్రంగా అవ్వాలి.

వరదానము:- కనెక్షన్ మరియు రిలేషన్ ద్వారా మనసా శక్తి యొక్క ప్రత్యక్ష ప్రమాణమును చూసే సూక్ష్మ సేవాధారీ భవ

ఏ విధంగా వాణి శక్తి మరియు కర్మల శక్తి యొక్క ప్రత్యక్ష ప్రమాణము కనిపిస్తుందో, అదే విధముగా అన్నింటికన్నా శక్తివంతమైన సైలెన్స్ శక్తి యొక్క ప్రత్యక్ష ప్రమాణమును చూసేందుకు బాప్‌దాదాతో నిరంతరము క్లియర్ కనెక్షన్ మరియు రిలేషన్ ఉండాలి, దీనినే యోగబలము అని అంటారు. ఇటువంటి యోగబలము కల ఆత్మలు స్థూలంగా దూరంగా ఉండే ఆత్మకు సమ్ముఖములో అనుభవాన్ని చేయించగలరు. ఆత్మలను ఆహ్వానించి వారిని పరివర్తన చేయగలరు. ఇదే సూక్ష్మమైన సేవ, దీని కోసం ఏకాగ్రతా శక్తిని పెంచండి.

స్లోగన్:- తమ సర్వ ఖజానాలను సఫలం చేసుకునేవారే మహాదానీ ఆత్మలు.

<u>అవ్యక్త ప్రేరణలు</u>

<u>పరోపకార భావనతో సంపన్నులుగా అయి అపకారికి కూడా ఉపకారము చేయండి</u>

ఎవరైనా దేహధారి దృష్టితో మీ ఎదురుగా వచ్చినట్లయితే మీరు ఒక్క క్షణంలో వారి దృష్టిని ఆత్మిక దృష్టిలోకి పరివర్తన చేయండి. ఎవరైనా మిమ్మల్ని పడేయాలి అన్న వృత్తితో లేక వారి సాంగత్యదోషములోకి తీసుకురావాలన్న దృష్టితో మీ ఎదురుగా వచ్చినట్లయితే, మీరు వారిని సదా శ్రేష్ఠ సాంగత్యము యొక్క ఆధారము ద్వారా సాంగత్యదోషము నుండి బయటకు తీసి శ్రేష్ఠ సాంగత్యము చేసేవారిగా తయారుచేయండి. ఈ విధముగా పరివర్తన చేసే యుక్తి వచ్చినట్లయితే ఎప్పుడూ విఘ్నాలకు ఓడిపోరు. సంపర్కములోకి వచ్చేవారు మీ ఈ సూక్ష్మమైన, శ్రేష్ఠమైన సేవకు బలిహారమవుతారు.

25-10-26 ప్రాతఃమురళి ఓంశాంతి "అవ్యక్తబాప్‌దాదా" రివైజ్-19-02-2012 మధువనం

"ఇంటి యొక్క గేటును తెరిచేందుకు అనంతమైన వైరాగ్య వృత్తి ద్వారా దేహ-అభిమానపు 'నేను' అన్నదానిని త్యాగము చేయండి, జన్మ దివసము రోజు దృఢత ద్వారా చెప్పటము మరియు చెయ్యటమును ఒక్కటిగా చేసి సఫలతామూర్తులుగా అవ్వండి"

- ఈరోజు స్నేహీ పిల్లలు, స్నేహీ తండ్రి మరియు స్నేహ జయంతి. ఈ స్నేహము ప్రతి బిడ్డను సహజంగా కర్మయోగిగా చేస్తుంది. ఈ స్నేహము సదా సహజముగా చేసేది, శక్తిశాలిగా చేసేది.
- ఇంటి యొక్క గేటును తెరిచేందుకు పిల్లలందరికీ అనంతమైన వైరాగ్య వృత్తి అవసరము. గేటును తెరిచేందుకు ఇదే తాళం చెవి. దేహాభిమానాన్ని త్యాగము చెయ్యటము, నడుస్తూ-తిరుగుతూ దేహీ-అభిమానులుగా అవ్వటము, ఇదే అనంతమైన వైరాగ్యము.
- దేహ-అభిమానపు నేనులో, ఒక నేను అన్నది సాధారణమైనది - నేను ఆత్మను మరియు ఇది నా శరీరము. మరొక సూక్ష్మమైన నేను, ఏది వినిపించారో దానిని నేను చేసాను, నేను ఇది చెయ్యగలను, నేనే కరెక్ట్... ఈ సూక్ష్మమైన నేను అన్నదానిని సమాప్తము చేయాలి.
- ఈరోజు తమ హృదయాలలో దృఢతను తీసుకువచ్చి, మేము సంకల్పాలను మరియు సమయాన్ని వ్యర్థంగా పోగొట్టుకోకూడదు అని దృఢ సంకల్పం చేయాలి.
- బాప్‌దాదా పుట్టినరోజు కానుకగా ఇదే ఇస్తున్నారు - "చెప్పటము మరియు చెయ్యటము" దీనిని ఒక్కటి చేయండి. దృఢత అనే కానుకను బాప్‌దాదా పిల్లలు ప్రతి ఒక్కరికీ ఇస్తున్నారు. శుభకార్యాన్ని దృఢతతో సఫలం చేయండి.

వరదానము:- తమ ఏకాగ్ర స్వరూపము ద్వారా సూక్ష్మ శక్తి యొక్క లీలలను అనుభవం చేసే అంతర్ముఖీ భవ

ఏకాగ్రతకు ఆధారము అంతర్ముఖత. ఎవరైతే అంతర్ముఖులుగా ఉంటారో, వారు లోలోపలే సూక్ష్మ శక్తి యొక్క లీలలను అనుభవం చేస్తారు. ఆత్మలను ఆహ్వానించడము, ఆత్మలతో మాట్లాడటము, ఆత్మల స్వభావ-సంస్కారాలను పరివర్తన చేయడము, బాబాతో కనెక్షన్ జోడించడము - ఈ విధంగా ఆత్మల ప్రపంచంలో ఆత్మిక సేవను చేసేందుకు ఏకాగ్రతా శక్తిని పెంచండి, దీని ద్వారా అన్ని రకాల విఘ్నాలు స్వతహాగా సమాప్తమవుతాయి.

స్లోగన్:- సర్వ ప్రాప్తులను స్వయంలో ధారణ చేసి విశ్వమనే స్టేజ్ పై ప్రత్యక్షము అవ్వడమే ప్రత్యక్షతకు ఆధారము.

అవ్యక్త ప్రేరణలు

పరోపకార భావనతో సంపన్నులుగా అయి అపకారికి కూడా ఉపకారము చేయండి

ఎవరైనా ప్రతిరోజూ మిమ్మల్ని నిందిస్తున్నా, సదా అకళ్యాణము చేస్తున్నా, మీరు వారి నుండి పక్కకు తప్పుకునేందుకు బదులుగా వారికి కళ్యాణము చేస్తూ ఉండండి, ఇదే జ్ఞాన స్వరూప ఆత్మలైన మీ కర్తవ్యము. ఏ విధంగా బాబా మహిమలో విశేషంగా దయాహృదయ గుణాన్ని మహిమ చేస్తారు. దేశములోనైనా, విదేశాలలోనైనా బాబా ముందుకు వెళ్ళినప్పుడు దయార్ద్రహృదయులు, మర్సీఫుల్ అని అంటారు. అదే విధంగా మీరందరూ కూడా మాస్టర్ దయార్ద్రహృదయులు. దయార్ద్రహృదయులుగా అయ్యి అందరికీ ఉపకారము చెయ్యండి.